ఆనకట్టలే ఆయువుపట్టు

నల్లమలలో సహజ సిద్ధంగా ఉన్న కొండల మధ్య ఉన్న ఖాళీలను పూరిస్తూ వెలిగొండ ప్రాజెక్టు జలాశయం నిర్మించారు. దీనికే నల్లమల సాగర్‌గా నామకరణం చేశారు. ఆయా ఖాళీలు పూరించిన... సుంకేసుల (పెద్దారవీడు మండలం), గొట్టిపడియ (మార్కాపురం), కాకర్ల (అర్ధవీడు) ప్రాంతాల్లో ఆనకట్టలు నిర్మించారు. వీటి ప్రత్యేకతలివి...

▶ **నల్లమల సాగర్:** పూర్తి నీటి మట్టం 244 మీటర్లు కాగా... కనీస నీటి మట్టం 214.30 మీటర్లు. నీటి నిల్వ సామర్థ్యం 53.85 టీఎంసీలు. ఆ మేరకు నింపితే 43.58 టీఎంసీలు వినియోగించుకోవచ్చు.

గొట్టిపడియ ఆనకట్ట నిర్మాణంలో రూ.4.01 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని చేశారు. 9.7 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వినియోగించారు. దీని పొడవు 587 మీ., ఎత్తు 85.90 మీటర్లు.

సుంకేసుల ఈ డ్యామ్ పొడవు 378.50 మీ. కాగా.. ఎత్తు 63.65 మీటర్లు. ఈ నిర్మాణం కోసం 1.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని... 2.76 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పని చేశారు.

కాకర్ల మిగతా రెండింటితో పోలిస్తే నిర్మాణం పరంగా ఇది చిన్నది. ఈ డ్యామ్ పొడవు 356 మీ., ఎత్తు 57 మీటర్లు. 0.75 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని... 2.24 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌తో ఈ ఆనకట్ట పూర్తి చేశారు.

– న్యూస్‌టుడే, పెద్దదోర్నాల, అర్ధవీడు, మార్కాపురం అర్బన్

గిద్దలూరు పట్టణంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

నీటి వెతలకు శాశ్వత పరిష్కారం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టుతో మార్కాపురం జిల్లా సస్యశ్యామలం కానుందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 31న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టును ప్రారంభించనున్న నేపథ్యంలో గిద్దలూరు పట్టణంలో ముస్లిం సోదరులు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. దశాబ్దాల కల నెరవేరి కరవు సీమ ముఖచిత్రం మారనుందన్నారు. సాగు, తాగునీటి వెతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ముందుగా జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాములపల్లె గేటు నుంచి రైల్వేస్టేషన్ కూడలి వరకు ర్యాలీ సాగింది. గిద్దలూరు పట్టణ పరిశీలకుడు, నంద్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.హరిబాబు, జిల్లెల శ్రీరాములు, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్, తెదేపా పట్టణ అధ్యక్షుడు షానేషావలి, జామియా మసీదు అధ్యక్షుడు ఆదాం, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశలు ప్రకాశిస్తున్నాయ్.. వెలిగొండై

ఈనాడు, ఒంగోలు

దశాబ్దాలుగా వెలిగొండ ఎప్పుడు పూర్తవుతుందని ఎదురుచూపులు చూసినవారికి కళ్ల ముందు సాక్షాత్కారం కావడంతో ఏ ఒక్కరిని కదిలించినా చెప్పలేనంత సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లా నుంచి వలస వెళ్లినవారైతే తమ కల నిజమవుతున్నందుకు భావోద్వేగానికి లోనవుతున్నారు. ఇక్కడి వారికి ఫోన్లు చేసి ప్రాజెక్టు విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో కొందరు ప్రాజెక్టు గొప్పతనం గురించి వీడియోలు పెట్టడంతో ఈ తరం వారు కూడా ఆశ్చర్యానికి లోనవుతున్నారు. తమ నిరీక్షణ ఇప్పటికి ఫలించిందని ఇంట్లో పెద్దలు చెప్పడంతో పట్టరానంత ఆనందంలో ఉన్నారు. వెలిగొండ అన్న పదం వింటేనే ఒక రకమైన ఉద్వేగానికి లోనయ్యేంత జీవితంలో విడదీయరాని భాగమైంది. ఇప్పుడు ఆ ఆశ నెరవేరడంతో వారి గుండెలు ఉప్పొంగుతున్నాయి.

అదిగో.. ఇదిగో .. వెలిగొండ.. అంటూ నా చిన్నప్పటి నుంచి వింటూనే ఉన్నాను. అది ఎప్పటికీ పూర్తికాదని ఆశలు వదిలేసుకున్నా.. కాని ఇప్పుడు కళ్ల ముందు సొరంగాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెడుతుందన్న విషయం తెలిసినప్పటి నుంచి నా గుండె ఉప్పొంగిపోతోంది..
– మార్కాపురానికి చెందిన నడి వయసు వ్యక్తి ఉద్వేగం ఇది..

ఫ్లోరైడ్ నీళ్లు తాగి మా తరం వారి కీళ్లు వంగిపోయాయి.. మా పిల్లలు, మనమళ్లు ఇక్కడ ఉండలేమని వలసపోయారు.. వెలిగొండ నుంచి తాగేందుకు నీళ్లు వస్తే, ఆ బాధలు తప్పి కొత్త లోకాన్ని సృష్టించినట్లే. ఒక నమ్మలేని నిజం కళ్ల ముందు సాకారమవడం చాలా ఆనందంగా ఉంది. – పీసీ పల్లికి చెందిన ఓ వృద్ధుడి మనోగతం

▶ కరవు నేలపై బిరబిరా పరుగులు పెట్టనున్న కృష్ణమ్మ

▶ ఉమ్మడి ప్రకాశం జిల్లావాసుల దశాబ్దాల కల ఫలిస్తున్న వేళ

వేడుక ఇక్కడే... కృష్ణా జలాలను విడుదల చేయనున్న క్రాస్ రెగ్యులేటర్ ప్రాంతం

దేశంలోనే అత్యంత కరవు ప్రాంతం ఇది.. సారవంతమైన నేలలు ఇక్కడ ఉన్నా, నీరు అందుబాటులో లేక రైతు నిట్టూర్చాల్సిన పరిస్థితి. కృష్ణా జలాలు పారితే మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లో 3.36 లక్షల ఎకరాల బీడు భూములు పచ్చదనంతో కళకళలాడనున్నాయి. ఇక్కడ భూముల్లో సహజసిద్ధంగా ఖనిజ పోషకాలు ఉండటంతో మొక్క ఎదిగేందుకు ఆధారమైన నీరుంటే లాభాల దిగుబడులు కళ్లజూడొచ్చు. ప్రభుత్వం రాయలసీమ హార్టికల్చర్ హబ్ కింద మార్కాపురం, ప్రకాశం జిల్లాల కింద చేర్చడంతో ఆర్థిక సాయం తోడై ఇక్కడ పొలాల రూపురేఖలు మారనున్నాయి. వలసపోయే పరిస్థితుల నుంచి బయట నుంచి వలసొచ్చే పరిస్థితులు ఉండొచ్చు. సాగు తరువాత అత్యధిక పాడిపై ఆధారపడిన రైతులకు నీరు అందుబాటులో ఉంటే పాల దిగుబడులు మరింత పొందొచ్చు.

ఇక్కడికే వలసొస్తారేమో..

ఫ్లోరైడ్ పీడ విరగడై..

సాధారణంలో నీటిలో ఫ్లోరైడ్ 2 పీపీఎం దాటితే ప్రమాదం కాగా, ఈ ప్రాంతంలో 10 పీపీఎంపైనే ఉంది. ఫ్లోరైడ్‌తో నాటి తరం ఎంతో నష్టపోయింది. కృష్ణా జలాలు పరుగు పెడితే భూగర్భంలో ఫ్లోరైడ్ శాతం తగ్గుతుంది. గొట్టిపడియ వద్ద వాటర్ గ్రిడ్ నిర్మాణంతో మార్కాపురం ప్రాంతానికి తాగునీటి కష్టాలు తప్పుతాయి. నీరు అందుబాటులో ఉంటే కనిగిరి ప్రాంతం నుంచి వలసలకు అడ్డుకట్టే పడే అవకాశం ఉంటుంది.

పారిశ్రామికీకరణకు బాట

ఎక్కడా లేని విధంగా ఇక్కడ వేల ఎకరాల ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో పారిశ్రామికవేత్తలు వచ్చి పరిశీలించడం, నీళ్లు లేవని పొరుగు జిల్లాలకు వెళ్లిపోవడం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు నీళ్లు అందుబాటులోకి వస్తే దొనకొండ, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు ప్రాంతాల్లో పారిశ్రామికీకరణకు పునాది పడనుంది.

రారండోయ్.. జల వేడుక చూద్దాం

▶ లక్ష మంది వస్తారన్న అంచనాతో ఏర్పాట్లు

ఈనాడు, మార్కాపురం

పశ్చిమ ప్రకాశం ప్రాంత వాసుల ఆశ, శ్వాసగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఘట్టం చూసేందుకు ఆయా గ్రామాల ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. పల్లె వాసుల ఆకాంక్షలకు అనుగుణంగా యంత్రాంగం రవాణా సౌకర్యంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంత్రులు, జిల్లా ప్రజాప్రతినిధులు గత రెండు రోజులుగా ఇక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం పైలాన్ ఆవిష్కరించడంతో పాటు కృష్ణమ్మకు జలహారతిని ఇవ్వనున్నారు. ఈ పూజ కార్యక్రమానికి రెండు వేల మంది మహిళలు ప్రత్యేక చీరలు ధరించి హాజరుకానున్నారు. లబ్ధిదారులైన మూడు వేల మంది రైతులు సమ్మతి తెలపగా యర్రగొండపాలెం నుంచి తీసుకొచ్చేందుకు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు ముందుకు వచ్చారు. ప్రత్యేక చీరలు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొస్తున్నట్లు ఆయన శనివారం మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. మార్కాపురం నుంచి 300 బస్సులు, గిద్దలూరు నుంచి 200 వరకు, కనిగిరి నుంచి వంద బస్సులు ఆయా గ్రామాల నుంచి ఏర్పాటు చేస్తున్నారు. తమ జీవనాడి అయిన వెలిగొండను చూడాలనే కాంక్షతో స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు ఆసక్తిచూపడంతో రవాణా సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి ముందుకొచ్చారు.

గంటావానిపల్లెలో సిద్ధమవుతున్న బహిరంగ సభ వేదిక

విశాలంగా సభా ప్రాంగణం

సొరంగాలకు నాలుగు కిలోమీటర్ల దిగువన రెగ్యులేటర్ వద్ద గేట్లు ఎత్తి నల్లమల సాగర్‌కు సీఎం చంద్రబాబు విడుదల చేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి కిలోమీటరు దూరంలో గంటావానిపల్లె వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారు. భారీ షెడ్డుతో పాటు దీనికి అనుబంధంగా ఇరువైపులా రెండు షెడ్డులు వేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి భోజనం, మజ్జిగ, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీలను నియమించారు. ఒక్కో నియోజకవర్గానికి ఇతర జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను బాధ్యులుగా నియమించారు.

మంత్రుల నిరంతర సమీక్ష

ఓవైపు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తూనే కీలకమైన ముంపు బాధితులకు పునరావాసం కల్పించే విషయమై మంత్రుల బృందం సమీక్షలు జరుపుతోంది. ముంపు బాధితులకు తక్షణ పునరావాస సాయం అందించే విషయమై జలవనరులశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక జీవో జారీ చేశారు. ముంపు బాధిత మహిళలకు అందించే కిట్లు ఇప్పటికే మార్కాపురం చేరుకోవడంతో పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. పలువురు ముంపు బాధితులకు ఇళ్ల పట్టాలు అందించకపోవడంపై మంత్రులు బాల వీరాంజనేయస్వామి, రామానాయుడు అధికారులతో మాట్లాడి ఇప్పించే ఏర్పాటు చేయించారు. సుంకేసుల ఎస్సీ కాలనీలో శనివారం నాటికి కూడా పట్టాల పంపిణీ చేపట్టకపోవడంపై స్పందించారు.

చకచకా పనులు

మరోవైపు ప్రాజెక్టు ఇంజినీర్లు మిగిలిన పనులు పగలు, రాత్రి తేడా లేకుండా చేయిస్తున్నారు. వెలిగొండ పనులన్నీ పూర్తికావొచ్చాయని, ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ప్రాజెక్టు సీఈ రమేష్, ఈఈ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

బరువెక్కిన హృదయం... వీడుతోంది గ్రామం

ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం కానుంది. నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలు రానున్న నేపథ్యంలో ముంపు గ్రామాల వారు బరువెక్కిన హృదయాలతో ఇళ్లను ఖాళీ చేసి... సామగ్రితో సహా తరలుతున్నారు. సుంకేసుల, కలనూతల, గుండంచెర్లలో కనిపించిన దృశ్యాలివి. – ఈనాడు, మార్కాపురం

ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేద్దాం : కలెక్టర్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభ వేడుకను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని కలెక్టర్ విజయసునీత పేర్కొన్నారు. ఈ మేరకు జేసీ శ్రీనివాసులతోపాటు జిల్లా అధికారులతో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆరంభ వేడుక నిర్వహించనున్న ఫీడర్ కాలువ క్రాస్ రెగ్యులేటర్ వద్ద... ప్రాజెక్టు విశిష్టత తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శాఖల వారీగా ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు చేశారు.

తెలుగు.. తరతరాల వెలుగు

తెలుగు మనది...వెలుగు మనది అంటూ మన మాతృ భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పారు ఈ బాలికలు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలు సీవీయన్ రీడింగ్ రూమ్ ఆవరణలో కళామిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వీరు నృత్య నీరాజనం పలికారు.
–న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతికం

బ్యాలెట్ యుద్ధానికి సిద్ధమవుదాం

▶ పరిషత్తు పోరుకు కసరత్తు
▶ కొత్త జడ్పీల వారీగానే ప్రక్రియ

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల, జిల్లా ప్రజాపరిషత్తు పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లలో జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఇప్పటికే పంచాయతీ సర్పంచి, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాల సేకరణకు తుది దశకు చేరుకుంది. పంచాయతీ ఓటర్ల జాబితా ఆధారంగానే ఎంపీటీసీ జాబితాలను సిద్ధం చేస్తారు. ఇటీవల బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో దానికి అనుగుణంగా 2021లో జరిగిన పరిషత్తు ఎన్నికలతో పోలిస్తే బీసీలకు రిజర్వు సీట్లు పెరగనున్నాయి.
– న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

పంచాయతీలతోపాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు బ్యాలెట్ పేపరుతో ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీల్లోని వార్డులు, అందుకు అవసరం కానున్న బ్యాలెట్ పెట్టెల వివరాలను సేకరించారు. తాజాగా తెలంగాణలోని సూర్యాపేట నుంచి 1,410, భువనగిరి నుంచి మరో 1,500 పెట్టెలు ఒంగోలుకు వచ్చాయి. ఒంగోలులోని పాత జడ్పీ కార్యాలయంతోపాటు పలు మండల పరిషత్తు కార్యాలయాల్లో నిల్వ ఉన్న బ్యాలెట్ పెట్టెల వివరాలను సేకరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,208 పెట్టెలు ఉన్నాయి. అందులో ఎన్ని పనిచేస్తున్నాయి...వాటికి అవసరమైన మరమ్మతులపై యంత్రాంగం దృష్టి పెట్టింది.

6,208 బ్యాలెట్ పెట్టెలు

పాత ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 784 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. చివరిసారిగా 2021లో ఎన్నికలు జరిగాయి. విలీన సమస్యలు, కోర్టు కేసుల కారణంగా పలు పంచాయతీల్లో ఎన్నికలు నిలిచాయి. అలాగే కోర్టు కేసులతో పొదిలి జడ్పీటీసీతో పాటు పొదిలి, వేటపాలెం, చీరాల మండలాల్లోని ఎంపీటీసీ స్థానాలకు నిలిచాయి. ఈ మేరకు అప్పట్లో 718 ఎంపీటీసీ స్థానాలకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. గ్రామ పంచాయతీల్లో ఈ ఏడాది ఏప్రిల్ 4తో పాలకవర్గాల గడువు ముగియగా ఎంపీటీసీలకు సెప్టెంబర్ 23, జడ్పీటీసీలకు 24వ తేదీతో పూర్తి కానుంది.

24తో జడ్పీటీసీల గడువు పూర్తి

ఆ తర్వాతే నిర్వహించేలా

2022, 2025లో జిల్లాల విభజన జరిగినప్పటికీ ఉమ్మడి ప్రకాశం జిల్లాగానే జడ్పీ కొనసాగుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ముందుగానే ప్రకాశం, మార్కాపురం జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేయనున్నారు. దాంతో కొత్త జడ్పీల ఆధారంగానే ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ఉద్యోగుల విభజన ప్రక్రియ కూడా ప్రతిపాదించారు.

ఇదే తరుణం

▶ సుస్థిర ఆదాయం... అరకు కాఫీ, చాయ్ రాస్తాతో సాకారం
▶ ఉమ్మడి జిల్లాలో తొలివిడతగా 50 యూనిట్ల ఏర్పాటు లక్ష్యం

'ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త' నినాదంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం ఆ దిశగా వ్యాపార మార్గాల వైపు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందేలా అరకు కాఫీ, చాయ్‌రాస్తా పేరుతో టీ స్టాల్, తృప్తి క్యాంటీన్, లిక్ మిల్క్‌షేక్ యూనిట్ ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందేలా మహిళలను ప్రోత్సహించనున్నారు. ఇప్పటికే డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఔత్సాహిక మహిళలను గుర్తింపునకు శ్రీకారం చుట్టారు. ఆయా రంగాల్లో వారికి అవసరమైన శిక్షణ ఇస్తారు. గాటోస్ కేఫ్, తృప్తి క్యాంటీన్‌లో మినీ బిర్యానీ, ఇతర అల్పాహార రకాలు విక్రయించనున్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఒంగోలు ఉత్తర బైపాస్‌లో ఏర్పాటు చేసిన అరకు కాఫీ యూనిట్

ఫ్రాంచైజ్ తీసుకుంటే

సెర్ప్ ఒప్పందం చేసుకున్న అయిదు రంగాలకు సంబంధించి వ్యాపార వృద్ధిలో భాగంగా ఫ్రాంచైజ్ తీసుకుంటే యూనిట్ నిర్మాణానికి సహకారం అందించనున్నారు. దుకాణ నిర్వహణ నిమిత్తం గది చూపించినా ఆయా సంస్థలే ఇంటీరియల్ పని చేసి అప్పగిస్తారు. లేదంటే కంటైనర్, ఇతర సామగ్రి సరఫరా చేయనున్నారు. టీ, కాఫీ, పంచదార, పాలతోపాటు పలు రకాల బిస్కెట్లు, ప్రముఖ కంపెనీల శీతల పానీయాలు విక్రయించేలా సరఫరా చేస్తారు. లొకేషన్ సర్వే, డాక్యుమెంటేషన్, లైసెన్సులు, మార్కెటింగ్, వ్యాపార శిక్షణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి సహకరిస్తారు. ఇటీవల జాతీయ రహదారిపై ఒంగోలు ఉత్తర బైపాస్ వద్ద అరకు కాఫీ యూనిట్ ఏర్పాటు చేశారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎంపిక చేసిన అయిదు రంగాల యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి ఒక్కో జిల్లా నుంచి 25 మంది చొప్పున(ఒక్కో రంగం అయిదు మంది) మొత్తం 50 మంది మహిళలతో యూనిట్ల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. అందుకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ పథకాల కింద 35 శాతం రాయితీపై డీఆర్డీఏ ద్వారా రుణం అందించనున్నారు. అవసరమైతే స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ ద్వారా యూనిట్ వ్యయం ఆధారంగా రూ.4 నుంచి 10 లక్షల వరకు రుణం అందిస్తారు. వ్యాపారం ఎక్కువగా జరిగేందుకు వీలుగా జాతీయ రహదారులు, టోల్‌గేట్లు, రద్దీ ప్రదేశాల్లో పెట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మహిళలు ముందుకు వస్తే రానున్న రోజుల్లో మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

35 శాతం రాయితీతో రుణం

తాగునీటికి సాగర్ జలాల విడుదల

▶ 227 చెరువులు నింపేలా ప్రణాళిక

న్యూస్‌టుడే – త్రిపురాంతకం గ్రామీణం: ఉమ్మడి జిల్లా వాసుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు విడుదల చేసిన సాగర్ జలాలు ఆదివారం జిల్లాకు చేరనున్నాయి. ఈ నెల 26న నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బుగ్గవాగుకు నీటిని విడుదల చేశారు. అక్కడ కొంత నీటిమట్టం చేరడంతో ప్రధాన కాలువకు విడిచిపెట్టారు. శనివారం మధ్యాహ్నానికి గుంటూరు జిల్లా చేజర్లలోని 57/2 మైలుకు చేరాయి. ఆదివారం మధ్యాహ్నానికి 85/3 మైలు నుంచి జిల్లాలోకి ప్రవేశించనున్నాయని ఎన్నెస్పీ ఇన్‌ఛార్జి ఎస్ఈ రవికుమార్ తెలిపారు.

ప్రకాశం, మార్కాపురం, బాపట్ల జిల్లాల పరిధిలోని 227 నోటిఫైడ్, నాన్ నోటిఫైడ్ చెరువులను నింపేందుకు 2.1 టీఎంసీలు కేటాయించారు. ప్రకాశం వరకు ఒంగోలు నగరంలోని రెండు, కందుకూరు మున్సిపాలిటీలోని మరొకటి సహా మొత్తం 148 చెరువులను నింపనున్నారు. మార్కాపురం జిల్లాలో మార్కాపురం, కనిగిరి పట్టణ చెరువులతో పాటు మొత్తంగా 16 వనరులకు నీరందించనున్నారు. బాపట్ల జిల్లాలోని 63 చెరువులను ఏబీసీ ద్వారా నీటిని తరలించనున్నారు.

నిర్వాసితుల రేషన్‌కు ప్రత్యేక కేంద్రాలు

మార్కాపురం, న్యూస్‌టుడే: వెలిగొండ ముంపు గ్రామాల్లోని రేషన్‌కార్డుదారులకు సెప్టెంబర్ 1 నుంచి నిత్యావసర సరకులు పంపిణీ చేసేందుకు ప్రత్యేక కేంద్రాలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ ఎం.విజయసునీత తెలిపారు. కలనూతల, గుండంచెర్ల వారికి పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు; గొట్టిపడియ వారికి ఇందిరమ్మకాలనీలోని చౌకదుకాణాల్లో అందజేస్తారు. సుంకేసుల వారికి గోగులదిన్నె సామాజిక భవనంలో ఇస్తారు.

భారత ప్రభుత్వ ప్రోత్సాహంతో జాతీయ అభివృద్ధి సంస్థ
గోల్డ్ అప్రైజర్ శిక్షణా కార్యక్రమం
తేది: 05-09-2026 నుంచి 12-09-2026 వరకు
సమయం: ఉ॥ 10 గం॥ నుండి మ॥ 2 గం॥ల వరకు
వేదిక: కర్నూలు రోడ్డు, విరాట్ నగర్, గౌతమ్ మోడల్ స్కూల్ ఎదురుగా, శ్రీ బ్రహ్మంగారి గుడి, ఒంగోలు
కనీస అర్హత: వయోపరిమితి లేదు, స్త్రీలు, పురుషులు అర్హులు. బ్యాంకులలో, నగల షాపులలో ఉపాధి అవకాశాలు, తాకట్టు దుకాణాలు పెట్టవచ్చును. కోర్సులో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిత సర్టిఫికెట్ ఇవ్వబడును.
వివరాలకు: సం॥ 81792 47780

1,453 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలో శనివారం నిర్వహించిన పొగాకు వేలంలో వివిధ కారణాలతో వ్యాపారులు 1,453 బేళ్లను తిరస్కరించారు. ఎస్‌బీఎస్ రీజియన్‌లోని కేంద్రాలకు రైతులు మొత్తం 6,347 బేళ్లు తీసుకురాగా... వీటిలో 884; ఎస్ఎల్ఎస్ పరిధిలోని కేంద్రాలకు 4,789 రాగా... 569 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కిలో అత్యధిక ధర రూ.250; అత్యల్ప ధర రూ.110 చొప్పున లభించింది.

పీజీ నీట్‌కు పక్కాగా ఏర్పాట్లు

3 కేంద్రాల్లో నిర్వహణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎక్కడా ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా నీట్ పీజీ పరీక్ష నిర్వహించాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఆదివారం జరగనున్న పరీక్షకు సంబంధించి ప్రకాశం భవన్‌లో శనివారం నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో జరిగే పరీక్షకు మొత్తం 434 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. రైజ్ కృష్ణసాయి కళాశాల, మామిడిపాలెం కూడలిలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా, బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. నిరంతర విద్యుత్తు సరఫరా, తాగునీరు, ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో పీవీ రమణ, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, విద్యుత్తు శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఆర్టీసీ ఆర్.ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



5% GST అదనం
మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు
తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరాలకు: 9701112824

(c) eenadu

"ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో.. సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!"

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' "విశ్వబ్రాహ్మణ" కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 ఆగస్టు 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006, 9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు.

నోట్: ఈ శ్రావణ మాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో • ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం). • అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్టులు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

ఉపాధ్యాయుడు 'చందలూరి'కి పురస్కారం

మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న నారాయణరావు

అద్దంకి, న్యూస్‌టుడే: తెలుగు భాషా పురస్కారాన్ని మండలంలోని ధర్మవరం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చందలూరి నారాయణరావు అందుకున్నారు. శనివారం సాయంత్రం విజయవాడ అంబేడ్కర్ స్వరాజ్ మైదానంలో జరిగిన వేడుకల్లో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పురస్కారాన్ని తీసుకున్నారు. వచన కవిగా ప్రాచుర్యం పొందిన నారాయణరావు స్వస్థలం జె. పంగులూరు. వృత్తి రీత్యా అద్దంకి మండలం ధర్మవరంలో పని చేస్తున్నారు. మూడు దశాబ్దాలుగా సుమారు 1200 పైగా కవితల్ని రాశారు. వచన కవిత్వంలో శ్రీశ్రీ, జాషువా, వేమన వంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఆధునిక శైలిలో 'మనం కాసేపు మాట్లాడుకుందాం, మనిషి గుర్తులను బతికించుకుందాం, ఏకాంత స్పర్శ, నాకంటే ముందే' వంటి కవితా సంపుటిలను విడుదల చేశారు. 2006 నుంచి సాహితీ స్రవంతి పేరుతో సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. మాతృభాషకు చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నారాయణరావు తెలిపారు.

వెలిగొండ వెంకన్నకు విశేష పూజలు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలిగొండ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపైన కొలువుదీరిన లక్ష్మమ్మ ఆలయంలో పూజాదికాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.
– న్యూస్‌టుడే, కొనకనమిట్ల

భాషపై అభిమానం.. సుద్దముక్కలపై అక్షర రూపం

లింగయ్య, ప్రధానోపాధ్యాయుడు



సుద్ద ముక్కలపై చెక్కిన తెలుగు అక్షరాలు

పొదిలి, న్యూస్‌టుడే: తెలుగుబాషపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంచడమే కాదు, సుద్దముక్కలపై అక్షర రూపం చెక్కి భాషపై తనకున్న ప్రేమను చాటుకుంటున్నారు.. ప్రధానోపాధ్యాయుడు లింగయ్య. పొదిలికి చెందిన ఆయన ప్రస్తుతం మర్రిపూడి మండలం అంకేపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఎక్కడ పనిచేసినా విద్యార్థులకు తెలుగుభాషపై మక్కువ పెంచుకునేలా వారిని తీర్చిదిద్దుతున్నారు. అంతేకాదు తన మక్కువను ప్రదర్శిస్తున్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సుద్దముక్కలపై తెలుగు అక్షరాలు, తెలుగు వెలుగు చిహ్నాన్ని చెక్కి భాషాభిమానాన్ని చాటుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యం చరిత్రను తరతరాలకు అందించేది మన తెలుగు భాషేనని ఆయన అన్నారు. తెలుగు భాషను ప్రతి ఒక్కరు ప్రేమించాలని, గౌరవించాలని ఆయన కోరుతున్నాడు. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అనే గర్వంతో మన తెలుగుభాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

పొలాల దారి.. అందంగా మారి..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 31న గంటవానిపల్లె సమీపంలోని ఫీడర్ కాలువ వద్ద జరుగనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సభకు హాజరయ్యే ప్రజలు సజావుగా వెళ్లేందుకు సమీప రోడ్లను అధికారులు బాగుచేస్తున్నారు. లేకపోతే సభకు సకాలంలో చేరేందుకు ప్రజలకు ఇబ్బందులు తప్పవు. ఈ సమస్య తలెత్తకూడదని చర్యలు చేపట్టారు. యడవల్లి, గంటవానిపల్లె మధ్య ఉన్న కర్నూలు-గుంటూరు రహదారి నుంచి ముఖ్యమంత్రి సభ వరకు 2.5 కి.మీటర్ల మేర పొలాల రహదారి ఉంది. ఇదంతా రాళ్లు, గుంతలతో వాహనాలు సజావుగా వెళ్లేందుకు వీలుకాకుండా ఉంది. దీంతో అధికారులు వేగంగా స్పందించి రహదారిలో సభకు హాజరయ్యే ప్రజల వాహనాలు వెళ్లేందుకు మరమ్మతులు చేసి దాని రూపు రేఖలు మార్చారు. దీంతో ఆ రహదారిలో వెళ్లే రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.– న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

కరవుసీమకు కృష్ణా జలాలు తెస్తుంటే గొడ్డలిపార్టీ వద్దంటోంది

❖ వెలిగొండ ఘనత చంద్రబాబుదే...

❖ ఓర్వలేకే వైకాపా విమర్శలు: మంత్రి స్వామి

మాట్లాడుతున్న మంత్రి స్వామి, పక్కన ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, ఉగ్ర

మార్కాపురం, న్యూస్‌టుడే: కరవుసీమను సస్యశ్యామలం చేసేందుకు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణా జలాలు తెస్తుంటే... అర్థరహిత ఆరోపణలతో అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ దుర్మార్గపు ఆలోచనలు చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి విమర్శించారు. మార్కాపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పనులు పూర్తి చేయకుండా ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన ఘనత వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎద్దేవా చేశారు. వారి హయాంలో ఏడు శాతం పనులూ చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే రూ.2,250 కోట్లకు పైగా నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేసిందన్నారు. నిర్వాసితులకు ప్యాకేజీతో పాటు గెజిట్‌లో పేర్లు లేకపోయినా అర్హులందరికీ పరిహారం, 18 ఏళ్లు నిండిన వారికి సైతం సాయం అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదని పేర్కొన్నారు. అన్ని అడ్డంకులు అధిగమించి నీరు విడుదల చేస్తుంటే ఓర్వలేక వైకాపా అక్కసు వెళ్లగక్కుతోందని ధ్వజమెత్తారు. గొడ్డలిపార్టీ కుతంత్రపు మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కనిగిరి, మార్కాపురం ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ... నాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబే... నేడు ప్రారంభిస్తుండడం వైకాపా నాయకులకు మింగుడు పడడం లేదన్నారు. నిర్వాసితులందరికీ మేలు చేసేందుకు అదనంగా రూ.130 కోట్లు వెచ్చిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ప్రజలంతా తరలిరావాలని కోరారు.

'నిర్వాసితులకు న్యాయం చేయకుండా ప్రారంభోత్సవాలా'

మార్కాపురం, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబునాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని.. పునాదులు వైఎస్సార్‌వి అయితే ప్రచారం చంద్రబాబునాయుడు చేసుకుంటున్నారని వైకాపా నాయకులు ధ్వజమెత్తారు. శనివారం మార్కాపురం జిల్లా, మార్కాపురం పట్టణం, కోర్టు కూడలిలోని మొగల్ అతిథి గృహంలో వైకాపా నేతలు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైకాపా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 1996లో శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు 2004 వరకు అధికారంలో ఉన్నా తట్టెడు మట్టికూడా ప్రాజెక్టు కోసం ఎత్తలేదన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన మాజీ సీఎం, దివంగత రాజశేఖర్‌రెడ్డి ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని 70 శాతం పూర్తి చేశారన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వమే మిగిలిన పనులు పూర్తి చేసి, సొరంగాలను జాతికి అంకితం చేసిందన్నారు. కీలకమైన తీగలేరు కెనాల్ పూర్తి కాకుండా మార్కాపురం, యర్రగొండపాలెం ప్రాంతాలకు నీళ్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అనంతరం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు కెపి.కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డి, అన్నా రాంబాబు, కందుల నాగార్జునరెడ్డిలు నిర్వాసితుల సమస్యలపై మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మను కాదనలేక.. గ్రామాన్ని వీడలేక..

❖ తరలిపోతున్న వెలిగొండ నిర్వాసితులు

న్యూస్‌టుడే, మార్కాపురం:

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు తమ భావి జీవితాలను బంగారుమయం చేసే కృష్ణమ్మను కాదనలేకపోతున్నారు. అలాగని చిన్ననాటి జ్ఞాపకాలతో పాటు పదిలంగా భద్రపరుచుకున్న నివాసాలను వీడలేక వీడలేక 'ఇక సెలవు అంటూ' వెళ్లిపోతున్నారు. 'నల్లమల సాగరమా మా జ్ఞాపకాలు నీవే పదిలంగా దాచుకో' అంటూ నిర్వాసితులు గ్రామాలను ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు.

సుంకేసులలో ఇల్లు నేలమట్టం

దాదాపు 90 శాతం ఖాళీ..

ప్రాజెక్టు ముంపు గ్రామాలైన సుంకేసుల, కలనూతల, గుండంచెర్ల, కాటంరాజుతండా, గొట్టిపడియ, అక్కచెరువుతండాలు 90 శాతం ఖాళీ అయ్యాయి. పిల్లలు, పెద్దలు, మహిళలు, యువతీ, యువకులు, వృద్ధులు సైతం అందరూ వెళ్లిపోతున్నారు. ఇంటి సామగ్రి తరలించే వాహనాలతో పాటు తీసుకువెళ్లేందుకు వచ్చే వాహనాలతో మార్కాపురం- గుండంచెర్ల రహదారి నిత్యం రద్దీగా మారిపోతోంది. వాహనాలు అన్నీ బారులు తీరుతున్నాయి. గ్రామాలు, వీధులు ఖాళీ అయిపోయి బోసిపోతున్నాయి.

❖ పచ్చని అందాలకు నెలవు అయిన ముంపు గ్రామాలు నిర్వాసితులు లేక వెలవెల బోతున్నాయి. నివాసాలన్నీ నేలమట్టం అయ్యాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా కూల్చేసిన, పడేసిన ఇంటి సామగ్రితో పాటు వ్యవసాయ పరికరాలే కనిపిస్తున్నాయి. కొందరు ఇంటి తలుపులు, గుమ్మాలను తీసుకుని వెళ్లిపోయారు. గ్రామాలను ఖాళీ చేస్తున్న నిర్వాసితులకు వారి బంధువులు వచ్చి భరోసా కల్పిస్తూ ఓదారుస్తున్నారు.

ఇంటి సామాను తొలగిస్తూ...



మాట్లాడుతున్న మానవతా సేవాసంస్థ అధ్యక్షుడు పార్థసారథి

నేడు మానవతా ఐక్యతా ర్యాలీ

పొదిలి, న్యూస్‌టుడే: మానవతా సేవాసంస్థ సమాజసేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు ముల్లా పార్థసారథి అన్నారు. శనివారం పొదిలి శాఖ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సేవాసంస్థ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా పొదిలిలో ఆదివారం ప్రపంచ శాంతి కోసం మానవతా ఐక్యతా ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.రామచంద్రారెడ్డి, రాష్ట్రస్థాయి శాఖల ప్రతినిధులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సమావేశం, నూతన అధ్యక్షుడు ప్రమాణస్వీకార మహోత్సవం, పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మానవతా సభ్యులు, సేవామూర్తులు, దాతలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మానవతా సేవాసంస్థ ప్రతినిధులు కె.యల్లమందారెడ్డి, కె.సుబ్బారెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, ఎస్.చిరంజీవి, వినోదరాజు, బి.అశోక్, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 112, రిటైల్ లైవ్ - 139, చికెన్ విత్ స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్- 243

బస్సు ఎక్కుతూ కిందపడి వృద్ధురాలి మృతి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల మండలంలోని పెదారికట్ల గ్రామంలో ఆర్టీసీ బస్సు ఎక్కే క్రమంలో జారి పడి మహిళ మృతిచెందింది. పెదారికట్లకు చెందిన నరసమ్మ(65) ఒంగోలు ఆసుపత్రికి వెళ్లేందుకు బయలుదేరింది. పెదారికట్ల బస్టాండ్ సెంటర్‌లో కనిగిరి నుంచి పొదిలి వెళ్తున్న బస్సు ఎక్కుతుండగా జారి కిందపడింది. బస్సు వెనుక టైర్లు ఆమె కాళ్లపై నుంచి వెళ్లడంతో నుజ్జునుజ్జు అయ్యాయి. స్థానికులు 108కి సమాచారం అందించారు. అంబులెన్స్‌లో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి దర్యాప్తు చేస్తున్నారు.

బైకుపై నుంచి జారిపడి మహిళ..

బేస్తవారపేట: ద్విచక్రవాహనంపై నుంచి జారిపడి ఓ మహిళా మృతి చెందిన సంఘటన మండలంలోని ఒందుట్ల సమీపంలో శ్రీరామ అగ్రికోల్డ్ స్టోరేజ్ వద్ద అనంతపురం-అమరావతి జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల మేరకు గిద్దలూరుకు చెందిన బట్టగిరి ఆదిలక్ష్మి(60) శనివారం కంభంలో తమ సమీప బంధువుల వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె చిన్న అల్లుడు వెంకట ప్రసాద్, మనవరాలుతో కలిసి ద్విచక్రవాహనంపై గిద్దలూరు నుంచి కంభానికి బయలుదేరారు. శ్రీరామ అగ్రి కోల్డ్ స్టోరేజీ వద్దకు రాగానే ఆమెకు ఒక్కసారిగా బీపీ డౌన్ కావడంతో పట్టుకోల్పోయి ద్విచక్రవాహనంపై నుంచి కింద పడిపోయింది. తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో మొదట కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. మృతురాలికి భర్త రంగస్వామి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్స్ (1) ప్రకాశం జిల్లా, ఒంగోలు, రామ్‌నగర్ 1వ లైను నివాసం **బరూరి కోటేశ్వరశర్మ గారి భార్య సీతాలక్ష్మి**, (2) **గణపవరపు శాంతకుమారశర్మ గారి భార్య అన్నపూర్ణమ్మ** గారల సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ దిగువ షెడ్యూలు దాఖల ఆస్థిని నెల్లూరు జిల్లా, నెల్లూరు -2, వావిలేటిపాడు నివాసం షేక్ అబ్దుల్ సత్తార్ గారి కుమారుడు కాలేషాగారి వద్ద కొనుగోలుచేసి తేది 13-07-2006న ఒంగోలు సబ్‌రిజిస్ట్రారు ఆఫీస్, దస్తావేజు నెం.4688/2006 ద్వారా విక్రయ దస్తావేజు మరియు స్వాధీనము పొంది స్థిరాస్థిని సర్వసంపూర్ణ హక్కులతో అనుభవిస్తూయుండిరి. కాగా నా క్లయింట్స్ తాము కొనుగోలు చేసిన ఆస్తి తాలుకు లింకు డాక్యుమెంట్ దస్తావేజు నెం. 4007/1983 తేది 28-10-1983న ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి లి., నెం.జె.692, ఒంగోలు వారి ద్వారా షేక్ కాలేషాగారు రిజిష్టరు పొందిన దాస్తావేజు శిథిలావస్థకుచేరి, రూపురేఖలు కోల్పోతున్న కారణమున వాటిని భద్రముగా వుంచాలనే సదుద్దేశ్యముతో సదరు డాక్యుమెంట్‌ను కాపాడుకొనుటకుగాను ల్యామినేషణ ద్వారా భద్రపరిచినారు. సదరు షెడ్యూల్లో చూపిన ఆస్థి విక్రయించుటకు లేదా ఏదేని బ్యాంకునందు సదరు ఆస్థిపై ఋణము పొందుటకు ఎవరికైననూ ఆక్షేపణలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా దిగువ అడ్రస్సునందు తగిన సాక్ష్యాధారములతో వ్రాత పూర్వకముగా తెలియపరచగలరు తదుపరి చేయు ఎట్టి ఆక్షేపణలు వగైరాలు చట్టరీత్యా చెల్లనేరవనియు మరియు నా క్లయింట్స్‌ను ఏవిధముగాను బద్ధపరచవనియు రూఢీగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, ఒంగోలు, సబ్ డివిజన్, ఒంగోలు రూరల్, ఒంగోలు మునిసిపల్ లిమిట్స్, ఒంగోలు గ్రామము సర్వే నెం. 271, 272, 273ర్లలో డోర్ నెం. 7-829రు వద్ద గల ప్లాట్ నెం. 48 రు స్థలమునకు **హద్దులు:- తూర్పు:** ఇమ్మనేని హరినాథరావుగారి ప్లాట్ నెం. 49ఈ దిశ 56 అ॥లు, **దక్షిణం:** డొంక ఈ దిశ 37॥అల 6 అం॥లు, **పడమర:** చాకిరి వెంకటస్వామిగారి స్థలము ఈ దిశ 56అ॥లు, **ఉత్తరం:** షేక్ జాన్‌బాషాగారి ప్లాట్ నెం. 69 ఈ దిశ 37అ॥ల 6అం॥లు, ఈ హద్దులలోని 2100 చ॥అ॥లు లేక 29 గదుల 12 చ॥అ॥లు లేక 233.3 చ॥గ॥లు లేక 195 చ॥మీ॥ల స్థలము

ఒంగోలు ఇట్లు/– రావిళ్ళ వెంకటస్వామి, న్యాయవాది,
తేది: 29-08-2026 4-1-194, 11వ ఆర్.పి. రోడ్డు, ఒంగోలు

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు

పొదిలి, న్యూస్‌టుడే: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు పి.బాలవెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేశారు. యూటీఎఫ్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ రద్దుచేయాలని, స్పెషల్ టెట్‌లో పాస్ మార్కులు 40 శాతం ఉంచాలని, బోధించే సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే పరీక్షల్లో ఇచ్చేలా సిలబస్‌ను మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులు రాజేశ్వరరావు, బుజ్జిబాబు, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకరరెడ్డి, వి.మల్లికార్జునరావు, టి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషపై ప్రేమ అవసరం

మార్కాపురం గ్రామీణం: ఆగస్టు 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని మార్కాపురం పట్టణ, గ్రామీణ మండలంలోని పలు పాఠశాలల్లో ఉత్సాహంగా సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మేజర్ ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలతో నివాళి ఘటించారు. మాతృభాషను చిన్నతనం నుంచే ప్రేమించాలన్నారు పట్టణంలోని బాయ్స్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాతృభాష గొప్పదనాన్ని, ఒలింపిక్స్‌లో వరుస విజయాలతో భారత కీర్తి పతాకను విశ్వవ్యాప్తం చేసిన మేజర్ ధ్యాన్‌చంద్ తెగువను వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తినింపారు. రాయవరం పీఎంశ్రీ పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అరవింద సమగ్ర విద్యాకేంద్రంలో తెలుగుతల్లి రూపకంలో విద్యార్థులు మెరిశారు.

తీసుకున్న డబ్బు ఇవ్వలేకే అంతమొందించారు

❖ ఆదిలక్ష్మి హత్య కేసులో దంపతుల అరెస్టు

❖ స్టేషన్ ఎదుట మరో బాధితుడి ఆత్మహత్యాయత్నం

మృతదేహాన్ని పాతి పెట్టిన ప్రాంతంలో పోలీసులు

అర్ధవీడు, న్యూస్‌టుడే: తీసుకున్న మొత్తం తిరిగి చెల్లించలేకే మహిళను దారుణంగా హత్య చేసి పూడ్చి పెట్టారు. అర్ధవీడు మండలం వీరభద్రాపురంలో చోటుచేసుకున్న ఘటన వివరాలను ఎస్సై శివనాంచారయ్యతో కలిసి కంభం సీఐ మల్లికార్జున శనివారం వెల్లడించారు. గ్రామానికి చెందిన గుమ్మా రాజమ్మ, గురవయ్య దంపతులు... ఇచ్చిన మొత్తం రెట్టింపు చేసి ఇస్తామంటూ పలువురిని నమ్మించారు. ఈ క్రమంలోనే పెద్దారవీడు మండలం ప్రగల్లపాడుకు చెందిన సమీప బంధువైన మూడమంచు ఆదిలక్ష్మి (32)... వారిని నమ్మి అప్పులు చేసి రూ.50 లక్షలు ఇచ్చింది. తరువాత వారి నుంచి ఎటువంటి మొత్తమూ రాకపోవడంతో డబ్బు కోసం నిలదీసింది. ఈ క్రమంలో ఆమె హత్యకు ప్రణాళిక రచించి... రెండు నెలల క్రితం ఇంటికి రప్పించారు. పూజల పేరిట నమ్మించి నాలుగు రోజులు ఇంట్లోనే ఉంచి... గొర్రెల మందు కలిపిన ప్రసాదం తినిపించారు. అపస్మారక స్థితికి చేరుకున్నాక గొంతు నులిమి చంపేసి మృతదేహాన్ని పొలంలో పూడ్చేశారు. తరువాత... ఆదిలక్ష్మి తమవద్దకు రాలేదని ఆమె కుటుంబీకులకు చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేయడం వల్ల ప్రయోజనం ఉండదనీ వారితో అన్నారు. జూన్ 24 నుంచి జులై 21 మధ్య ఇదంతా సాగింది. రాజమ్మపై అనుమానంతో బాధిత కుటుంబీకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. నిందితురాలి కదలికలపై నిఘా పెంచిన పోలీసులు చివరకు కేసును ఛేదించారు. రాజమ్మ, గురవయ్య దంపతులను శనివారం అరెస్టు చేశారు. ఫోరెన్సిక్, వైద్యుల సమక్షంలో మృతదేహాన్ని వెలికి తీయగా... ఎముకలు మాత్రమే లభ్యమయ్యాయి. చీర, గాజుల ఆధారంగా గుర్తించారు.

❖ రాజమ్మ దంపతులు విసిరిన వలలో నారాయణపల్లికి చెందిన మొక్కజొన్న ఏజెంట్ జంగాల రవి సైతం చిక్కుకున్నారు. అధిక మొత్తం వస్తుందని... విడతల వారీగా రూ. 45 లక్షల నగదు, 37 తులాల బంగారం అప్పగించాడు. వారిని పోలీసులు అరెస్టు చేయడంతో తనకు న్యాయం చేయాలంటూ అర్ధవీడు స్టేషన్ ఎదుట పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. ఎస్సై నాంచారయ్య, సిబ్బంది అప్రమత్తమై అడ్డుకున్నారు. బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

AUTO
VEHICLES WANTED
JCB లీజుకు కావలెను
వినుకొండ To త్రిపురాంతకం వెళ్ళే రోడ్డులో వర్క్ చేయుటకు JCB 3DX, HITACHI మెషిన్స్ నెలవారీ అద్దెకు కావలెను. ఓనర్స్ మాత్రమే సంప్ర. (నో బ్రోకర్స్)
✆ 92475 21556

BUSINESS SERVICES
BUSINESS OFFER
ప్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

EDUCATION
OPEN INTER ADMISSIONS GROUPS: MPC/BIPC/CEC KANDUKUR - 85550 94933, ONGOLE - 87126 95633

FINANCIAL SERVICES
లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOME NEEDS
PEST CONTROL
తరుణ్ పెస్ట్ ★25సం||ల అనుభవం, 5సం||ల గ్యారంటీ ★వాసనలేని, మరకలుపడని బేయర్‌కెమికల్స్★ చెదలు, బొద్దింకల నివారణ 9494002285, 9951607504.

REAL ESTATE
లాం, గోరంట్ల, కల్పతరువు, అంజలి, జనచైతన్య, GPR, అల్కాపురి, చలపతి, రాజీవ్‌టౌన్ షిప్, వెంచర్‌లలో ప్లాట్స్ అమ్మ/కోన. 9030848169, 9346461615.

FLAT FOR SALE
ఒంగోలు బస్టాండ్‌కు 100 అడుగులలో UDS 35గ|| భూమి విలువలో సగం ధరకే ఫుల్లీఫర్నిష్డ్ 2BHK గొప్ప అవకాశం, వదులుకోకండి. ✆ 81421 33335

HOUSE FOR SALE
Independnt House For Sale. ఎర్రబాలెం శ్రీనగర్ కాలనీలో 130 గజాల WF House GF Marble Flooring, 1st Floor , 2 Rooms , సీడ్‌యాక్సిస్ రోడ్‌కి అతి చేరువలో 85L. 9652767555.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోలు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు.. B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

LAND FOR SALE
Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

PLOT FOR SALE
GNT-HYD హైవే ప్రక్కన, ORR, మేడికొండూరు దగ్గరలో CRDA& RERA అప్రూవ్ వెంచర్‌లో తక్కువ ధరలో ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రి.జి. 9701486924.
గుంటూరు నవభారత్ కాలనీ 1వ లైను తూర్పు ముఖం రెండు వైపులా రోడ్డు గల 190 గజాలు ఖాళీగా ఉన్న సైట్ అమ్మకమునకు కలదు. ✆ 98485 69411.
అమరావతిలో వస్తున్న ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరలో CRDA అప్రూవ్ ప్లాట్స్ తక్కువ ధరలో కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 9949659579.
ఒంగోలు పట్టణం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్‌కు సమీపంలో గది ఒక లక్ష రూపాయలకు 25మరియు 21 గదుల ప్లాట్లు కలవు. 9849711049, 8121973832
ఏడుగుండ్లపాడు to లింగంగుంటపాడు రోడ్డులో NUDA లేఅవుట్‌లో 25 గదుల ప్లాట్లు అమ్మబడును. 1 గది 59 వేలు. ✆9908748415, 9989416835
ప్రకాశం జిల్లా పేరాల చిన్నబోసుబొమ్మ ఎదురుగా తూర్పు దిక్కుగా క్లియర్ టైటిల్‌తో గోవర్ధన్ సప్లయర్స్ అద్దెకు ఉన్న 300చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 9440332273, 7989350746.
గుంటూరు - చెన్నై హైవేలో చిన్నకొండ్రుపాడు సమీపంలో అతితక్కువ ధరలో ఓపెన్ ప్లాట్స్. వాయిదాల పద్ధతిలో కలదు. స్టాఫ్ కావలెను. 9985115312.
దొనకొండ ind హబ్‌కు దగ్గర్లో 133చ||గ|| 1 లక్ష 70వేలు, దర్శి రోడ్డులో 4సెంట్లు 3ల, 70వేలు 1సం ఎర్రచందనం +మహాగని మొక్కలతో. 9032063116.

LEASE/ RENT
ఒంగోలు దేవుడు చెరువు వీధిలో మున్సిపల్ ఆఫీసును ఆనుకొని 3500 Sft ఖాళీస్థలం (40 అ||లరోడ్ ఫేసింగ్) బ్యాంకులకు, స్కూల్స్‌కు, కాలేజిలకు, గోడౌన్సుకు లీజుకు ఇవ్వబడును. ✆ 9182602282, 9985175744.

TO LET
ఒంగోలు ట్రంకురోడ్ రత్నమహల్ ఎదురులైన్‌లో 17x80 కొలతలలో గ్రౌండ్‌ఫ్లోర్ + (18x26) పార్కింగ్ గలది అద్దెకు ఇవ్వబడును. ✆ : 9848925022

COMMERCIAL
విజయవాడ నుండి గుంటూరు హైవే రోడ్డులో మంగళగిరి టిడిపి స్టేట్ ఆఫీస్ Opp.4000sft కమర్షియల్ ఆఫీసులకు/ అద్దెకు నో.బ్రోకర్స్. Ph: 9346642898.

JOBS
సురేష్ బుక్‌లింక్స్ ఒంగోలు నందు హోల్‌సేల్ (గూడు) బుక్‌షాపులో పని చేయుటకు హెల్పర్స్ (యువకులు) కావలెను. (P.T/ F.T) ఆకర్షణీయమైన జీతం. ✆ 94907 17572
రిలయన్స్‌స్మార్ట్ బజార్‌లో పనిచేయుటకు విజిలెన్స్ ఆఫీసర్స్ కావలెను (F.T/P.T) జీతం: 15,000 Age 20 to35y. Q: ఇంటర్ ఆపై సంప్ర: 93929 36728, 97046 46128.
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఒంగోలులో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Q: M.B.A) లేడీ టెలికాలర్స్ కావలెను. 91157 73777, 88899 92546.
మధుసూదన్ ఆటోఫైనాన్స్ H.O లో పనిచేయుటకు టెలికాలర్స్-5 , అకౌంటెంట్స్-2 కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ :8886688938, 9246469894.
శ్రీనాగార్జున హైస్కూల్ మద్దిపాడు, మేదరమెట్ల, అద్దంకి నందు పనిచేయుటకు వార్డెన్లు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. ✆ : 9000244668, 9290752598.
రజా హిందుస్తాన్ నిధి లిమిటెడ్ క్వాషి బ్యాంక్‌లో ఒంగోలు బ్రాంచికి అనుభవం ఉన్న పబ్లిక్ రిలేషన్ లోన్ ఆఫీసర్స్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9177653965
సీసీటీవీ & నెట్‌వర్కింగ్ పర్క్‌కి ఎక్స్‌పీరియన్స్‌డ్ మరియు ఫ్రెషర్స్ కావలెను (లొకేషన్: హైదరాబాద్, చెన్నై) ✆ 9731722666 / 9731567105
Hyd, ఆటోనగర్ మెడికల్ ఏజెన్సీలో చేయుటకు Expగల కంప్యూటర్ ఆపరేటర్లు 2&ప్యాకింగ్ హెల్పర్స్, 4వీలర్ డ్రైవర్లు, హౌస్‌కీపింగ్ వర్కర్లు కావలెను.9490044041
గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జిన్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం 13000/- నుండి 16000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్, డిగ్రీ, వయస్సు 20 సంవత్సరములపైన ఉండవలెను. వివరములకు ✆ 9154693478.
ప్రముఖ స్టార్ హోటల్ "గీతా రీజెన్సీ" నందు పనిచేయుటకు రుబ్బింగ్, కెప్టెన్స్, వెయిటర్స్, కిచెన్ అసిస్టెంట్స్, రూమ్ సర్వీస్ వెయిటర్స్, ఆర్డర్ టేకర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్, కాఫీ స్టాల్, స్టోర్ కీపర్స్, రెస్టారెంట్ ఇంచార్జి మరియు కన్‌స్ట్రక్షన్ సూపర్ వైజర్స్ వెంటనే కావలెను. అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం.సంప్ర.4/1, అరండల్‌పేట గుంటూరు. 9949077525.
ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసిన వారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.
ఒంగోలులో ప్రముఖ సంస్థ ఈజీ లోన్స్ నందు టెలికాలర్స్(లేడీస్) కావలెను. అర్హత:ఏదైనా డిగ్రీ, అనుభవంకి అనుగుణంగా జీతం+ ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడును. సెల్: 94916 67046, 88866 00064
SBI LIFE ఉద్యోగ అవకాశాలు నందు నియామకాలు జరుగుచున్నవి వయస్సు18 To 70 సం|| అర్హత 10వ తరగతి ఆపైన సంప్ర: 9640252922
Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 8096770770/ 9985601234.

WANTED SITE INCHARGE (MALE) Qul: ITI/ Diploma Salary: 25K Tripurantakam ✆92475 21556

SECURITY GUARDS
సెక్యూర్ సెక్యూరిటీ సర్వీసెస్: కొండేపి, టంగుటూరు ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ SO లు, ASO లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 99595 98279
బాపట్ల జిల్లా ముప్పవరం గ్రామం దగ్గర ఒక ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ S.O Ex Service (Army) man కావలెను. 12 Hr కి 24500, సెక్యూరిటీ గార్డ్స్ కి 19500/-, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ 16500/- జీతం ఇవ్వబడును. ESI, PF కలవు. ph: 9700970799 | 9392027499

(c) eenadu

కనిగిరి
• కనిగిరి • గిద్దలూరు

జీవనోపాధుల అభివృద్ధికి ప్రణాళికలు

శిక్షణ ఇస్తున్న ఏపీఎం లక్ష్మీనారాయణ

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జీవనోపాధుల అభివృద్ధి, గ్రామంలో మౌలిక వసతులకు సంబంధించిన ప్రణాళికలను పక్కాగా రూపొందించాలని వెలుగు ఏపీఎం ఎం.లక్ష్మీనారాయణ అన్నారు. గ్రామ స్థితిస్థాపక ప్రణాళిక, గ్రామ అభివృద్ధి ప్రణాళికల తయారీపై గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, ప్రణాళికలు, హక్కులు, జీవనోపాధుల ప్రణాళిక, ప్రజా వస్తువులు, సేవలు, సామాజిక అభివృద్ధి గురించి శిక్షణ ఇచ్చారు. వాటికి సంబంధించిన ప్రణాళికలు ఎలా తయారు చేయాలి, ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానం వంటి వాటిపై వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బి.సుబ్బమ్మ, సీసీలు ఐ.మస్తాన్‌రెడ్డి, టి.కాశయ్య, ఎంవీ నారాయణమ్మ, అకౌంటెంట్ ఎస్.సువార్తమ్మ, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పీసీపల్లి: స్వయం సంఘాల సభ్యుల జీవనోపాధుల మెరుగుకు వెలుగు సిబ్బంది ప్రణాళికలు రూపొందించి వారికి అవసరమైన మేరకు బ్యాంకు రుణాలు అందించాలని ఏపీఎం బి.సత్యానందం అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం సంఘాల వీవోఏలకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. పొదుపు సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి, సీఐఎఫ్ బకాయిలను వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీసీలు సంపత్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు ఘన స్వాగతం పలుకుదాం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేసేందుకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర శాసనసభ బీసీ ఎస్సీ జీపీ అంజనేయులు కోరారు. నియోజకవర్గ తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు అధ్యక్షతన స్థానిక బీఎమ్ గ్రాండ్‌లో శనివారం రాత్రి జరిగిన నియోజకవర్గ తెదేపా నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ప్రజల చిరకాల కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలకాలని ఆయన వారికి సూచించారు. అందరూ సమష్టిగా కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలన్నారు. పార్టీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ మాబు, చిట్యాల వెంగళరెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీఎం సభకు జన సమూహం తరలించేందుకు నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గిద్దలూరు, కంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు బాలయ్య, భూపాల్‌రెడ్డి, ఆరు మండలాలకు చెందిన తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

• కనిగిరి: వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ద్వారా తక్షణమే పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రాజెక్టు పూర్తి కాకముందే నిర్వాసితులను గ్రామాల నుంచి ఖాళీ చేయించడం దుర్మార్గమని విమర్శించారు. మండల కన్వీనర్ నరేంద్ర, నాయకులు ప్రసంగి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

• కంభం: ఎన్నో పోరాటాల ఫలితంగానే వెలిగొండ ప్రాజెక్టు సాధ్యమైందని ప్రాజెక్టు సాధన సమితి అధ్యక్షుడు దేవిరెడ్డి నాగేంద్రుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మొదటి దశ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఎంతో చొరవ చూపారని ప్రశంసించారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాత్రలను ప్రశంసించారు. ప్రధాన కార్యదర్శి ప్రభుదాసు, ఉపాధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణం: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సి.ఎస్.పురం కరపత్రాలను ప్రదర్శిస్తున్న తెదేపా మండల అధ్యక్షుడు రమేష్

• సి.ఎస్.పురం: ప్రాజెక్టుకు ప్రారంభించి జాతికి అంకితం చేసే కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ తెలిపారు. నియోజకవర్గ పరిశీలకులు సుధ హాజరవుతారని అన్నారు. 23 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ బాధ్యులు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

• బేస్తవారపేట: మోక్షగుండంలో ఏవో అబ్దుల్ రఫీక్ రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ గత 30 ఏళ్ల సాగునీటి కల నెరవేరుతున్న తరుణంలో రైతులు ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులను అవలంబించాలని తెలిపారు. హార్టికల్చర్ హబ్ ద్వారా రైతులు వివిధ రకాల పండ్ల తోటలు సాగుచేసుకునే వెసలుబాటు ఉంటుందని, తద్వారా విరివిగా లాభాలు పొందుతారని తెలిపారు.

రంగనాయక స్వామికి విశేష పూజలు

రాచర్ల, న్యూస్‌టుడే : మండలంలోని జేపీ చెరువు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారికి శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేకాలు, కైంకర్యాలు తదితర పూజలు చేశారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. స్వామివారికి కాయ కర్పూరాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మమ్మవనం సమీపంలోని అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలు సామాజిక వర్గాల సత్రాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ సిద్ధం నరసింహులు, ఈవో నాగయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

యాప్‌పై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలి

మట్లాడుతున్న ఎంఈవో అబ్దుల్ సత్తార్

కంభం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ప్రత్యేక అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన సహకారం అందించడంలో ప్రశస్త్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ సత్తార్ అన్నారు. స్థానిక ఆల్ఫా, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో యాప్ వినియోగంతో విద్యార్థుల ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహించే విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి అభ్యసన, ప్రవర్తన, వినికిడి, కదలికలు విషయాలపై మార్గనిర్దేశం అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. యాప్‌తో విద్యార్థి శారీరక, మానసిక స్థితిని అంచనా వేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు అరుణ్‌కుమార్, నూర్జహాన్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సత్కార సభ

కంభం, న్యూస్‌టుడే : జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అప్సర కల్యాణ మండలంలో ఈ నెల 30న ఉదయం 10 గంటలకు విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సత్కార సభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ చెరుకుపల్లి సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జాగ్రత్త పడకపోతే .. జారిపడతారు

డ్రైవర్లు రవాణా వాహనాల్లో ప్రమాదకరంగా ప్రయాణికులను ఎక్కించుకొని రాకపోకలు సాగిస్తున్నారు. ప్రమాదవశాత్తూ ప్రయాణికులు మృతి చెందితే బీమా సౌకర్యం పొందేందుకు అర్హత ఉండదు. డ్రైవర్లు ఇలా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ ఇటు పోలీసులు, అటు రవాణా వాహన అధికారులు అడ్డుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం**

తొట్టె ఇలా.. దాహార్తి తీరేదెలా

బేస్తవారపేట పంచాయతీ పాపాయిపల్లిలో మూగజీవాల దాహార్తి తీర్చేందుకు గత తెదేపా హయాంలో ఐడబ్ల్యూఎంపీ పథకం కింద నిర్మించిన నీటి తొట్టె పంచాయతీ అభివృద్ధి అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా మరుగునపడింది. కనీస నిర్వహణ లేక తొట్టెంతా బీటలు వారి శిథిలావస్థకు చేరుతుండటంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవక చెరువులు, కుంటల్లో నీరంతా అడుగంటి పోవడంతో చుక్క నీరు లభించక మూగజీవాలు దప్పికతో అలమటిస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పశుపోషకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బేస్తవారపేట**

పాలు కాదు.. నిర్లక్ష్యం వెల్లువ

బేస్తవారపేట మండలంలోని మోక్షగుండంలో గత వైకాపా ప్రభుత్వం సుమారు రూ. 16 లక్షలు వెచ్చించి ఆర్భాటంగా నిర్మించిన పాల వెల్లువ కేంద్రం నిరుపయోగంగా మారింది. కేంద్రంలో దాదాపు రూ.లక్షల విలువైన శీతలీకరణ యంత్రం, జనరేటర్, కంటైనర్, ఫిల్టర్లు తదితర పరికరాలను సమకూర్చింది. అయితే నేటికి కేంద్రం వినియోగంలోకి రాకపోవడంతో ఆయా పరికరాలన్నీ తుప్పుపట్టి పాడైపోతున్నాయి. అధికారం మారడంతో నిరుపయోగంగా మారాయి. కూటమి ప్రభుత్వమైన స్పందించి కేంద్రాన్ని త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని పాడి రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బేస్తవారపేట**

రోడ్డుపై గేదెలు.. ప్రమాదాలకు హేతువులు

మండలంలోని కనిగిరి - హెచ్ ఎంపాడు రహదారిలో గేదెలు ప్రమాదాలకు హేతువుగా మారుతున్నాయి. రోడ్లపై గేదెలు అడ్డుగా ఉండటంతో కనిగిరి, హెచ్‌ఎంపాడు, అర్బన్‌కాలనీ, హాజీపురం గ్రామాలకు చెందిన ఐదు మంది వాటిని ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వర్షాభావంతో పంటలు సాగు చేయకపోగా గేదెలను పోషకులు వదిలేశారు. డబుల్ రోడ్డు ఏర్పడిన తర్వాత ద్విచక్రవాహనదారులు వేగంగా వెళ్తున్నారు. గేదెలను రోడ్లపైకి వదిలేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రాత్రి పూట కనిపించక వాటిని ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. పోషకులు వాటి కొమ్ములకు మెరిసే రిబ్బన్‌లు చుట్టాలని, అలా చేస్తే గేదెలు దూరం నుంచి అవి కనిపిస్తాయని చోదకులు అంటున్నారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, హనుమంతునిపాడు**

చెకుముకి కరపత్రం ఆవిష్కరణలో జేవీవీ జిల్లా కార్యదర్శి రవికుమార్ తదితరులు

చెకుముకి సైన్స్ పోటీలతో సృజనాత్మకత పెంపు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా శనివారం మార్కాపురం పట్టణంలోని కమలా హైస్కూల్, నారాయణ ఒలింపియాడ్ స్కూల్, సాయిబాలాజీ, వాసవి, సాయిచైతన్య, అరవింద సమగ్ర విద్యాకేంద్రం పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనటం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి చెకుముకి కరపత్రం ఆవిష్కరించారు.

పన్నులు కావాలి.. పనితనం మాత్రం లేదు

కనిగిరి, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీకి.. అక్కడ నుంచి గ్రేడ్ - 2 మున్సిపాలిటీ, ఆ తర్వాత రెవెన్యూ డివిజన్ ఇలా అనేక విధాలుగా కనిగిరి మున్సిపాలిటీ దినదినాభివృద్ధి రూపాంతరం చెందుతుంది. కానీ అందుకు తగ్గట్టుగా వసతుల కల్పన జరగడం లేదని విమర్శలు విన్పిస్తున్నాయి.

కొత్త కాలనీల్లో సమస్యలు బోలేడు..

మార్కాపురం జిల్లాలో మార్కాపురం తర్వాత అతి పెద్ద మున్సిపాలిటీ కనిగిరి. అయితే ఇక్కడ చదువులు పరంగా, వ్యాపార పరంగా, ఉపాధి రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. దీంతో ప్రజలు పల్లెల నుంచి పట్టణ ప్రాంతాలకు ఉపాధి కోసం క్యూ కడుతున్నారు. ఇక్కడే స్థలాలు కొనుగోలు చేసి గృహాలు నిర్మించుకుని, పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఈ క్రమంలో కనిగిరి పట్టణంలో కొత్త కాలనీలు వెలిశాయి. ప్రధానంగా అర్బన్ కాలనీ, న్యూ కొత్తపేట, కనక పట్టణం, వీఏపీ కాలనీ, జూబ్లీ హిల్స్, జర్నలిస్ట్ కాలనీ, సూరాపాపిరెడ్డి నగర్‌లు ఉన్నాయి. ఇక్కడ నీటి, మురుగు సమస్యలు ప్రధానంగా వేధిస్తుంది. అదే విధంగా విద్యుత్తు సౌకర్యం, డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేక అవస్థలు పడుతున్నారు. ఎటు చూసిన రోడ్లన్నీ చిల్లచెట్లతో నిండి ఉన్నాయి. మున్సిపాలిటీకి సకాలంలో పన్నులు మాత్రం చెల్లిస్తున్నారు. కాని ఇక్కడ చూస్తే కనీస వసతులు కన్పించడంలో ఆయా శాఖల అధికార్లు విఫలమవుతున్నారు. ఇప్పటికైనా అధికార్లు స్పందించి కొత్తగా ఏర్పడిన కాలనీలు, రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, తాగు నీటి సౌకర్యం తదితర సమస్యలతో పాటు మౌలిక వసతులు కల్పించేలా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ దిశగా అధికార్లు చర్యలు చేపట్టాల్సిన అసవరం ఎంతైనా ఉంది.

కాలువ లేక నిలిచిపోయిన మురుగు

వినతి పత్రం అందజేస్తున్న మండల రేషన్ డీలర్లు

డీలర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బండ్లమూడి బాలయ్య ఆధ్వర్యంలో డీలర్లు శనివారం బేస్తవారపేటలోని తహసీల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 65 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులకు ఇంటింటికీ రేషన్ సరకుల పంపిణీ భారంగా మారిందని అన్నారు. దానికి సంబంధించి డీలర్లకు అయ్యే ఖర్చులు ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని, ప్రస్తుతం తమకు కేజీకి ఇస్తున్న కమీషన్ రూపాయికి బదులుగా రెండు రూపాయల చొప్పున పెంచి ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, కుదావన్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఏపీటీఎఫ్ నాయకులు

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వండి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పాండు రంగస్వామి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం గిద్దలూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలన్న నిబంధనతో ఉపాధ్యాయులు విధి నిర్వహణ సమయంలో ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని టెట్‌ను రద్దు చేసేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టెట్ రద్దు చేయాలని కోరతూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు వై. శ్రీనివాసులు, కబీర్, శేషకుమార్, జి.పాండు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆట పాటలతో విద్యాబోధన

రాచర్ల, న్యూస్‌టుడే : ఆటపాటలతో చిన్నారులకు విద్యాబోధన చేయాలని ఎంఈవో -2 గిరిధరశర్మ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఒకటి, రెండు తరగతులకు బోధించే ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర విషయాలపై దృష్టి సారించాలని చెప్పారు. ఎఫ్ -1 మార్కులు నమోదు విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

చదువే కాదు క్రీడల్లోనూ రాణించండి

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను పాల్గొని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, డిబేట్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలు అందజేశారు. గణిత ఉపాధ్యాయుడు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు.. పరిష్కారానికి అడుగులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఎల్‌నినో ప్రభావంతో గిద్దలూరు మండలంలో రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో ప్రజలకు వాడుక నీటిని అందించే డీప్‌బోర్లలో భూగర్భ జలం అడుగంటడంతో నీటి కష్టాలు తప్పడం లేదు. పురపాలకశాఖ అధికారులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీటిపైనే గృహ యజమానులు ఆధారపడాల్సి వస్తోంది. నాలుగు రోజులకొకసారి వాడుక నీరు అందజేస్తుండటంతో ప్రజలు మళ్లీ నీరు వచ్చేంత వరకూ డ్రమ్ములలో నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రశాంతినగర్‌లో నివాసం ఉండే పుల్లారెడ్డి నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ఇంటి ఆవరణలో 30 వేల లీటర్ల నిల్వ చేసుకొనే సంప్‌ను రూ.50 వేలకు పైగా వెచ్చించి నిర్మాణం చేపట్టారు. ప్రైవేటు ట్యాంకర్ల వద్ద నీటిని కొనుగోలు చేసినా ఆ సంప్‌లో నీటిని నింపుకొనేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఎగుడుదిగుడు రహదారులతో అవస్థలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు పురపాలికలోని 2వ వార్డులోని నూతన కాలనీలో ఏడాదికేడాదికి పెరుగుతున్న గృహాలకు అనుగుణంగా రహదారులు అభివృద్ధి చేయకపోవడంతో స్థానికులు వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారు. రాజానగర్ ప్రాంతంలోని ఎన్టీఆర్ కాలనీలో సుమారు 100కు పైగా గృహాలు నిర్మాణం చేసినప్పటికీ మౌలిక వసతులు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. రాజానగర్ ప్రధాన వీధిలో పక్కా కాలువ వ్యవస్థ లేకపోవడంతో గృహాల నీరు కాలువల్లోకి చేరి మురుగు ముందుకు కదలక దుర్వాసన వెదజల్లుతోంది.

వార్డు : 2వ
గృహాలు : 2,500
జనాభా : 5 వేలు

కాలనీ కష్టాలు

రాజానగర్ ప్రాంతంలో రోడ్డు ఇలా..

సమస్యలు అనేకం..

ఈ వార్డులో కాశిరెడ్డికుంటను వాకింగ్ ట్రాక్, ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని పాలకులు, అధికారులు తెలియజేస్తున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. దీని సమీపంలో గృహాల్లోని వ్యర్థాలను ఓ ప్రైవేటు వైద్యశాల దగ్గర పారిశుద్ధ్య సిబ్బంది పడవేస్తుండటంతో పందులకు ఆవాస కేంద్రంగా మారింది. నరసింహస్వామి మెట్ల ప్రాంతంలో వేసవి కాలం వచ్చిందంటే నీటి ఎద్దడితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. నాలుగు రోజులకు ఒకసారి నీరు అందుతుండటంతో ఆ ప్రాంతవాసులు వాడుక నీటికి ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

గిడుగు, ధ్యాన్‌చంద్ సేవలు స్ఫూర్తిదాయకం

కనిగిరి, న్యూస్‌టుడే: సమాజంలో మాతృభాష వైభవాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం తెలుగు భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పద్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి చిత్రపటానికి నివాళులర్పించారు.

• బేస్తవారపేట: స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈవో-1 మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇరువురి చిత్రపటాలకు వారు నివాళులర్పించారు.

బేస్తవారపేట: చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంఈవో-I మధుసూదన్‌రెడ్డి

• సి.ఎస్.పురం: ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మాతృభాషను నేర్పించడం వల్ల అభ్యసనం సులభతరంగా ఉంటుందని ఎంఈవోలు జగన్నాథం ప్రసాదరావు, బూదాల డేవిడ్‌లు అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, కేజీబీవీలో తెలుగు భాష, క్రీడాదినోత్సవాలను నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారు చెప్పారు. బోధనోపకరణాల ద్వారా సులభతరంగా, అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని పేర్కొన్నారు. భాషపై అందరు మమకారం పెంపొందించుకోవాలని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల డీన్ మోషే అన్నారు.

•కంభం: హజరత్‌గూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో భాషపై ఆసక్తి పెంచేలా తెలుగు ఉపాధ్యాయిని సరోజ అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కంభంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వీరనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృ భాషపై మమకారాన్ని పెంచుకోవాలని చెప్పారు.

కనిగిరి: వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

• గిద్దలూరు పట్టణం: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సంజీవరాయునిపేట పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పద్యాలు, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈవో-2 పి.నాగభూషణ్‌రెడ్డి, సంజీవరాయునిపేట హెచ్‌ఎం నాగరాజు పాల్గొన్నారు.

• హనుమంతునిపాడు: స్థానిక జడ్పీ పాఠశాలలో తెలుగు భాషకు గిడుగు చేసిన కృషిని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను వక్తలు వివరించారు. హెచ్‌ఎం నరసింహారావు తెలుగు పండిట్ రమేష్, పీటీ జిలాని బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడండి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: అందరు విరివిగా మొక్కలను నాటి పెంచాలని పెదరాజుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మొక్కల పెంపకం, వాటి ఆవశ్యకతపై గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్థుడు నరేష్ తన ఆర్థిక సహకారంతో 500 మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు డి.సుమన్ తన సొంత నిధులతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ కె.ఓబయ్య, తెదేపా నాయకులు ఎ.రామకృష్ణంరాజు, డి.ఆదినారాయణ, డి.మాలకొండయ్య, నాగ సుభాష్, నాగ సురేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు

(c) eenadu

మార్కాపురం
•మార్కాపురం • యర్రగొండపాలెం

సీఎంకు ఘన స్వాగతం పలుకుదాం..

మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గ బాధ్యుడు ఎరిక్షన్‌బాబు, వేదికపై ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు, నేతలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేసేందుకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. నియోజకవర్గ తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు అధ్యక్షతన స్థానిక వీఎమ్ గ్రాండ్‌లో శనివారం రాత్రి జరిగిన నియోజకవర్గ తెదేపా నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ప్రజల చిరకాల కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలకాలని ఆయన వారికి సూచించారు. అందరూ సమష్టిగా కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలన్నారు. పార్టీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ మాబు, చిట్యాల వెంగళ్‌రెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

▶ పొదిలి: వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి బహిరంగసభకు పొదిలి మండలం నుంచి ప్రజలు భారీగా హాజరయ్యేలా నాయకులు సమాయత్తం చేస్తున్నారు. పొదిలి పట్టణం, మండలం నుంచి 50 బస్సుల్లో ప్రజలు, మరో 50 బస్సుల్లో స్వయం సహాయక సంఘాల మహిళలు బహిరంగసభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం పొదిలిలో తెదేపా నాయకులు సమావేశమయ్యారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం చారిత్రాత్మకమైన ఘట్టమైనందున ప్రతి గ్రామంలోను పూర్తిస్థాయిలో ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఆయా గ్రామాల నాయకులతో మాట్లాడారు. సీఎం పర్యటన పొదిలి మండల పరిశీలకులు నాగేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, నాయకులు వాకా వెంకటరెడ్డి, యల్లమంద, ఖుద్దూస్, రసూల్, గౌస్‌బాషా, ఈశ్వరరెడ్డి, సురేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో ఉచిత వైద్య శిబిరం

పుల్లలచెరువు: మండలంలోని కొత్తూరు గ్రామంలో మస్తాన్ రెడ్డి క్లినిక్‌లో శ్రేయ హాస్పిటల్ వారి సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నరసరావుపేట నుంచి వచ్చిన వైద్య బృందం డెంటల్, గర్భ సమస్యలకు వైద్య పరీక్షలు చేశారు. 50 మందికి బీపీ, 60 మందికి డెంటల్ పరీక్షలు చేసినట్లు హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.వసంత కిరణ్, డాక్టర్ ఎం.చంద్ర కిరణ్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ?: వై.పాలెం ఇందిరానగర్‌లో సాగర్ నీరు సరఫరా లేక వారం రోజులైంది. నీటికి ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను త్వరగా తీర్చాలి. – ప్రసాద్, స్థానికుడు.

✓: నడిగడ్డ ట్యాంక్ వద్ద మోటారు కాలిపోయినందున నీరు సరఫరా ఆగిపోయింది. సమస్యను త్వరలో తీరుస్తాం. – జెడ్సన్‌పాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ.

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: ?: కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల పంచాయతీలో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోవడంతో దోమలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలి. – నాగేశ్వరరావు, చినారికట్ల.

✓: మురుగు కాలువలు వ్యర్థాలను త్వరలో తొలగించి సమస్య పరిష్కరిస్తాం. – శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: ?: మండలంలోని చెన్నపల్లెలో మురుగు కాలువలు లేవు. దీంతో రోజూ వినియోగించే నీరు రోడ్లపై చేరి ఇబ్బందిగా ఉంటోంది. –గ్రామస్థులు, చెన్నపల్లె

✓: మురుగు కాలువల నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. – వెంకట కిరణ్, ఇన్‌ఛార్జి పీడీఓ

యర్రగొండపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: వై.పాలెం పట్టణంలోని ప్రధాన రహదారి, కొలుకుల రోడ్డు వెంట మురుగు కాలువలు శుభ్రపరచాలి. నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. వర్షం పడితే నీరంతా రోడ్డుపై చేరుతోంది. – శేఖర్, స్థానికుడు

✓: ప్రధాన కాలువకు అవసరమైనచోట పూడిక తీత పనులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చేస్తాం. – శ్రీనివాసరావు, ప్రత్యేకాధికారి

కంది వాడుముఖం... రైతుకు నష్టభయం

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక తప్పని ఆందోళన

న్యూస్‌టుడే, పుల్లలచెరువు:

ఎల్‌నినో ప్రభావంతో వై.పాలెం డివిజన్లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన కంది పంట మొలక దశలోనే వాడుముఖం పట్టింది. ఇటీవల కురిసిన చిరు జల్లులతో వర్షాలు కురుస్తాయని ఆశతో రైతులు కందిని సాగు చేశారు. ఈ పంట కూడా చాలా వరకు మొలకెత్తక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

మండలాల వారీగా కంది పంట సాగు వివరాలు (హెక్టార్లలో)

మండలం	విస్తీర్ణం
పుల్లలచెరువు	57
పెద్ద దోర్నాల	10
త్రిపురాంతకం	38
పెద్దారవీడు	50
యర్రగొండపాలెం	1

మొలకదశలోనే వాడిపోతున్న కంది పంట

7,675 హెక్టార్లకు 156కు పరిమితం

చిరు జల్లులు మినహా సరైన వర్షాలు కురవడం లేదు. దీంతో చెరువులు, కాలువలు, కుంటల్లో నీళ్లు అడుగంటి పోయాయి. యర్రగొండపాలెం నియోజకవర్గంలో సాధారణంగా 7,675 హెక్టార్లలో కంది పంటను సాగు చేయల్సి ఉండగా కేవలం 156 హెక్టార్లలో సాగు చేశారు. నియోజకవర్గంలో పత్తి తర్వాత అధికంగా కంది పంటను సాగుచేస్తారు.

కాపాడేందుకు నానా పాట్లు

ఎల్‌నినో నేపథ్యంలో ఎండలు, వడ గాలులు వీస్తున్నాయి. దీంతో కంది మొక్కలకు అవసరమైన తేమ అందకపోవడంతో వాడిపోతున్నాయి. పంటను కాపాడుకునేందుకు అన్నదాతలు కొన్ని చోట్ల డ్రిప్‌ల ద్వారా నీరందించే ప్రయత్నం చేస్తున్నారు. బోర్లలో కూడా నీరు ఒక్కసారిగా తగ్గడంతో కందిపై రైతులు ఆశలు వదులుకునే పరిస్థితి నెలకొంది. మరోవైపు ఎండ తీవ్రత పెరగడంతో పంట వాడు ముఖం పడుతోందని దీంతో పెట్టిన పెట్టుబడి కూడా తిరిగిరావడం కష్టంగా మారిందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడి కింద ఎకరానికి రూ.15 వేలు ఖర్చు వచ్చిందని రైతులు వాపోతున్నారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు..

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో వర్షాల కోసం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఇటీవల పిడికిటివారిపల్లెలో వర్షాల కోసం రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్.ఉమ్మడివరంలో శనివారం వర్షం కోసం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలందరూ వనభోజనాలు చేశారు.

చేతి వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి



రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: చేతి వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి నెలకు రూ.5వేల పింఛన్ మంజూరు చేయాలని చేతి వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం యర్రగొండపాలెం లో సీపీఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సర్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వీరికి ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా రూ.5లక్షల వరకు రాయితీపై రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, మండల కార్యదర్శి సాంబశివరావు, గోరింట్ల రమణమ్మ, నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న మూగజీవాల దాహార్తి

తర్లుపాడు, న్యూస్‌టుడే:

గంగుళకుంటలో తవ్విస్తున్న బోరుబావి

ఎల్‌నినో ప్రభావంతో మూగజీవాలు తాగేందుకు నీరు అందుబాటులో లేక రైతులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తాడివారిపల్లిలో అధిక సంఖ్య ప్రజలు నిత్యం పాడి, పశువుల పోషణతో జీవిస్తున్నారు. అయితే ప్రస్తుత కాలం వేసవిని తలపిస్తూ జీవాలకు తగినంత మేతలేకపోవడం, దాహం తీర్చుకునేందుకు నీరు అందుబాటులో ఉండకపోవడంతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యను అర్థం చేసుకుని..

తాడివారిపల్లి రైతుల సమస్యను అర్థం చేసుకున్న మాజీ సర్పంచి కంచర్ల కాశయ్య మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యుడు కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. దీంతో మాజీ సర్పంచి ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని గంగుళకుంటలో నూతన బోరుబావిని తవ్వించారు. దాదాపు నాలుగు వందల అడుగుల లోతు బోరుబావి తవ్వగా కొండ ప్రాంతం కావడంతో 2.5 ఇంచ్‌ల సామర్థ్యంతో నీరు పడటంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. 3.6 ఎకరాల గంగుళకుంటను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయించి పశువులకు, గొర్రెలకు, మేకలతోపాటు అడవి జంతువులు కూడా దాహం తీర్చుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు మాజీ సర్పంచి తెలిపారు. కార్యక్రమంలో తిరుపతయ్య, కాటిపల్లి వెంకటేశ్వర్లు, ఆవులయ్య, నర్రావుల గురవయ్య, వలిరాజు, చింతం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమన్వయ కమిటీల నియామకం

మార్కాపురం, న్యూస్‌టుడే: ఈ నెల 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబునాయుడు దోర్నాల మండలంలోని గంటవానిపల్లె వద్దకు రానున్నారు. ఈ నేపథ్యంలో సీఎం సభను విజయవంతం చేయడానికి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నాయకత్వం జనసమీకరణ భారీగా చేపట్టనుంది. అందుకు నియోజకవర్గాలకు ప్రత్యేక పరిశీలకులను నియమించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక సమన్వయ కమిటీలను పార్టీ నాయకత్వం నియమించింది. యర్రగొండపాలెం నియోజకవర్గానికి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మార్కాపురం నియోజకవర్గానికి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, గిద్దలూరుకు సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్, కనిగిరికి మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమా మహేశ్వరరావులను నియమించారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాల నుంచి 60 వేల మంది జనసమీకరణ చేయనున్నారు. మండలానికి ఒకరు పరిశీలకులుగా నియమించారు. అందుకు తగినట్లుగా జిల్లాలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రత్యేకంగా ప్రైవేటు వాహనాలను సైతం పంపించి జనసమీకరణ చేస్తున్నారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం తక్షణమే వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న అన్ని విభాగాలకు చెందిన ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జేఏసీ నాయకుడు అనుముల శివకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మార్కాపురంలోని సర్వజన వైద్యశాలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు జేబులకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాల ఆవరణలో మానవహారం నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. శివకృష్ణ మాట్లాడుతూ 2014 తర్వాత నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులను ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, విజయభాస్కర్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, అనూష, సత్య, అనిల్, జాన్సీ, బాను, అర్జియా, తదితరులు పాల్గొన్నారు.

మానవ హారం నిర్వహిస్తున్న ఒప్పంద ఉద్యోగులు

విత్తన గుళికల తయారీపై ప్రదర్శన చేసి చూపిస్తున్న అధికారులు

ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన

పొదిలి, న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు చెప్పారు. శనివారం పొదిలిలోని మూడో రైతుసేవా కేంద్రంలో రైతులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో నవధాన్యాల సాగు విధానంపై అవగాహన కల్పించారు. విత్తన గుళికలు, వివిధ రకాల కషాయాలు తయారు చేసే విధానాన్ని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ట్రైనర్స్ మేరీ డేట్టిల్లా బీజామృతం, ఘనజీవామృతం, ద్రవజీవామృతం, విత్తన గుళికలు ఎలా తయారుచేయాలో ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సేంద్రియ వనరుల కేంద్రం ఓనర్ బాల గురవయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

కడప, నేరవార్తలు న్యూస్‌టుడే: కడప నగర శివారులోని సింగపూర్ టౌన్‌షిప్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. ఉన్నత చదువుల కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వీరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల వివరాల మేరకు.. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్.ఉమ్మడివరానికి చెందిన ముడిమెలపూ పవన్ కుమార్‌రెడ్డి(21), దువ్వూరు మండలం అశోక్‌నగర్‌కు చెందిన జస్వంత్ కుమార్‌రెడి (23) ఇద్దరు చిన్ననాటి స్నేహితులు. పవన్‌కుమార్‌రెడ్డి కడప ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో బీహెచ్‌ఎంఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. జస్వంత్‌కుమార్‌రెడ్డి ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలో ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. వీరిద్దరూ కడప నగరంలో భగత్‌సింగ్ పార్కు వద్ద గది అద్దెకు తీసుకుని చదువుతున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ శనివారం రాత్రి ఊటుకూరు కూడలి నుంచి రింగు రోడ్డుపై నగర వనానికి వెళ్తుండగా నగర వనం వైపు నుంచి సింగపూర్ టౌన్‌షిప్‌కు వస్తున్న కారు మలుపు తిప్పుకొనే సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు దాదాపు పది మీటర్ల దూరంలో ఎగిరి కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్నవారికి బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

శ్రీశైలం ఘాట్‌లో లారీ బోల్తా

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల-శ్రీశైలం ఘాట్ రహదారిలోని చిన్నారుట్ల సమీపంలోని మూలమలుపు వద్ద లారీ అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తెలిసిన వివరాల ప్రకారం పీవోపి లోడుతో శ్రీశైలం వెళుతున్న లారీ మూలమలుపు వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అది లోయలోకి దూసుకుని వెళ్లి బోల్తా పడింది. గమనించిన వాహన చోదకులు లారీలో నుంచి డ్రైవర్‌ను బయటకు తీశారు. ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి.

వెంకయ్యస్వామి ఆలయంలో అన్నదానం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీవెంకయ్యస్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దునిపూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ఆవరణలోని ఆంజనేయస్వామి, నవగ్రహాలు, శివుని విగ్రహాలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చేతిపంపులు పనిచేయవు.. అధికారులు పట్టించుకోరు

కాలనీ కష్టాలు

న్యూస్‌టుడే, పొదిలి:

పొదిలిలోని ఓ వార్డులో నిరుపయోగంగా చేతి పంపు

పొదిలి పట్టణంలోని పలువార్డుల్లో చేతిపంపులు దిష్టిబొమ్మల్లా ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక దర్శనమిస్తున్నాయి. 20 వార్డుల్లో సుమారు 40 వరకు ఉన్నాయి. కొన్నింటిలో భూగర్భ జలాలు పైపులకు అందే ఎత్తులో ఉన్నాయి. మరికొన్నింటిలో భూగర్భజలాలు అందకపోవడంతో పనిచేయడం లేదు.

మరమ్మతులు చేయిస్తే...: భూగర్భజలాలు ఉన్న చేతిపంపులకు మరమ్మతులు చేయిస్తే కొంత ఉపయోగకరంగా ఉంటాయి. కాటూరివారిపాలెం ఎస్సీకాలనీ, హరికృష్ణ థియేటర్‌వీధి, బీసీకాలనీ, విశ్వనాథపురం తదితర ప్రాంతాల్లో ఉన్న వాటిని వినియోగించడం లేదు. నీరు ఉన్న చేతిపంపుల్లో మోటార్లు బిగించి చిన్ననీటి తొట్లు ఏర్పాటు చేస్తే ఆయా ప్రాంతాల ప్రజలకు వాడుకనీటి సమస్య తీరుతుంది. పూర్తిగా చెడిపోయిన వాటి సామగ్రిని నగర పంచాయతీ కార్యాలయానికి తరలిస్తే కొంత ఆదాయం వచ్చే అవకాశం ఉంది. బోర్లలో పైపులు, లోపల ఉండే ఇనుప రాడ్లు అధికబరువు ఉంటుంది. అవి దుర్వినియోగం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

గుంతల రోడ్డు.. ఇక్కట్లు చూడు!

పెద్ద కొలుకుల గ్రామంలో వై.పాలెం-గుర్రపుశాల రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ ఆనుకుని ఉన్న రోడ్డు గుంతలతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాళ్లు తేలి గుంతలు పడిన రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. వానొస్తే నడిచే వీల్లేకుండా బురదమయంగా మారుతుందన్నారు. రెండొందల మీటర్ల పొడవైన ఈ వీధిలో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం దుమ్ము, ధూళితో నిండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, నాయకులు దృష్టిపెట్టి తమకు పక్కా రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

పూర్తికాని నిర్మాణం.. సేవలకు దూరం

పుల్లలచెరువు మండలంలోని రాచకొండలో రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో రైతులకు సేవలు అందే పరిస్థితి లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వంలో పిల్లర్ల స్థాయిలో నిర్మాణ పనులు నిలిచిపోవడంతో భవనం శిథిలావస్థకు చేరే ప్రమాదం నెలకొందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధుల కొరతతో నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయని గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పుల్లలచెరువు

చదువే కాదు క్రీడల్లోనూ రాణించండి

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను పాల్గొని మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలని ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, డిబేట్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలు అందజేశారు. గణిత ఉపాధ్యాయుడు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి కరపత్రం ఆవిష్కరణలో జేవీవీ జిల్లా కార్యదర్శి రవికుమార్ తదితరులు

చెకుముకి సైన్స్ పోటీలతో సృజనాత్మకత పెంపు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా శనివారం మార్కాపురం పట్టణంలోని కమలా హైస్కూల్, నారాయణ ఒలింపియాడ్ స్కూల్, సాయిబాలాజీ, వాసవి, సాయిచైతన్య, అరవింద సమగ్ర విద్యాకేంద్రం పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనటం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి చెకుముకి కరపత్రం ఆవిష్కరించారు.

నీటి కట్టడికి సుంకేసుల వద్ద గేటు అమరిక

న్యూస్‌టుడే, మార్కాపురం:

సుంకేసుల గ్రామంలో సొరంగ ద్వారానికి ఏర్పాటుచేస్తున్న గేటు

వెలిగొండ ప్రాజెక్టు నుంచి కృష్ణాజలాలను నల్లమల సాగర్‌లోకి విడుదల చేసే సమయం దగ్గరపడుతోంది. కృష్ణాజలాలు నల్లమల సాగర్‌లోకి వచ్చిన తర్వాత నీరు నిల్వ ఉంటుంది. అయితే ప్రభుత్వం 10.5 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు చెప్పింది. ఈ నీటిని విడుదల చేస్తే ముంపు గ్రామం సుంకేసులలో కొండకు 600 మీటర్ల సొరంగం గుండా నీరు బయటకు పోయి తీగలేరు కాలువలో కలుస్తుంది. ఈ కాలువ 50 కిలో మీటర్ల వరకు ఉంది. వచ్చిన నీరు బయటకు వెళ్లకుండా సుంకేసుల వద్ద నిర్మాణం చేసిన సొరంగానికి ఇప్పటికే భారీ ముఖ ద్వారం నిర్మించారు. దానికి గేటు అమరిక చేస్తున్నారు. రేపటి లోపల గేటు నిర్మాణం పూర్తి చేయడానికి అధికారులు చకచకా పనులు చేస్తున్నారు. గేటు వద్దకు నీరు వెళ్లకుంగా కాలువకు ముందుగా భారీగా గోడ మాదిరిగా కాంక్రీటుతో నిర్మాణం చేస్తున్నారు. ఈ గోడ నిర్మాణం కూడా రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు పనులను పరిశీలిస్తున్న పర్యవేక్షకులు తెలిపారు. సుంకేసుల వద్ద ఉన్న ఈ సొరంగాన్ని సైతం చూడానికి చూడటానికి సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చి వెళ్తున్నారు.

తెలుగు భాషాభివృద్ధికి గిడుగు ఎనలేని కృషి

త్రిపురాంతకం గ్రామీణం: నివాళి అర్పిస్తున్న హెచ్‌ఎం గోపవనిత, ఉపాధ్యాయులు

పొదిలి, న్యూస్‌టుడే: తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. మాతృ భాషా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలు కళాశాలలు, పాఠశాలల్లో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. రామ్మూర్తి తెలుగుభాష గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని నలుదిశలా వ్యాపింప జేశారన్నారు. భాషను సరళీకృతం చేయడం ద్వారా అందులోని మాధుర్యాన్ని అందరికీ తెలిసేలా చేశారన్నారు. భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుభాషను కాపాడుకునేందుకు మనం చేయాల్సిన పనులను తెలియజేశారు.

▶ కొనకనమిట్ల: కొనకనమిట్ల మండలంలోని గొట్లగట్టు కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి సురేఖ అధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఆమె తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

▶ త్రిపురాంతకం గ్రామీణం: మండలంలోని వెల్లంపల్లి జడ్పీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం గోప వనిత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కలిసి గిడుగు రామ్మూర్తి, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించి తెలుగు భాషా ఔన్నత్యాన్ని, క్రీడల ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

▶ యర్రగొండపాలెం పట్టణం: వై.పాలెం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల్లో శనివారం తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి జయంతి వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్‌నాయుడు మాట్లాడుతూ తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు కృషిచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపల్ ప్రదీప్, తెలుగు అధ్యాపకురాలు సుజాత, అధ్యాపకులు రామకోటయ్య, తిరుపతయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సురేఖ

మార్కాపురం గ్రామీణం: బాలుర పాఠశాలలో పాల్గొన్న విద్యార్థులు

వై.పాలెం పట్టణం: మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీధర్‌నాయుడు

నారాయణస్వామి సేవలు చిరస్మరణీయం

పొదిలి, న్యూస్‌టుడే: మాజీమంత్రి దివంగత కాటూరి నారాయణస్వామి ఈ ప్రాంతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెదేపా సీనియర్ నాయకులు అన్నారు. నారాయణస్వామి వర్ధంతి సందర్భంగా కాటూరివారిపాలెం, చిన్నబస్టాండ్లలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంతంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా పనిచేశారన్నారు. రాజకీయాల్లో విలువలు కలిగిన నాయకుడిగా పేరు గడించారన్నారు. ఆయన సేవలను పలువురు గుర్తుచేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, తెదేపా నాయకులు కాటూరి నారాయణప్రతాప్, గునుపూడి భాస్కర్, ముల్లా ఖుద్దూస్, ఎండి. గౌస్, యల్లమంద, నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకుంటున్న తెదేపా నాయకులు

(c) eenadu